# ప్రెషర్ కుక్కర్ ఎపిసోడ్

'నెలకి ముప్పయి రోజులు, రోజుకు ఇరవై నాలుగ్గంటలు గంటకి అరవై నిమిషాలూ అయితే – నిమిషం ఒక యుగంలా గడిస్తే ఒక నెలకీ ఎన్ని యుగాలవుతుంది వాయ్'

అన్న ప్రశ్నకి టక్కున జవాబు చెప్పగల కొత్త జంట వెంకట్రావూ సుబ్బలక్ష్మి

అది ఆషాఢమాసం కాదు తప్పనిసరిగా విరహంతో వేగిపోటానికి

ఫిబ్రవరి నెలన్నా కాదు రెండ్రోజులు తగ్గు-తుందని ఆశ పడటానికి

ఎండలు మండే ఏప్రిల్ నెల'

ముందుంది ముసళ్ల పండగ 'అని వార్నిం-గిస్తోంది రోహిణీ కార్తె!

కొత్త దంపతులకు కోటి పరిమళాలందించే మల్లె పూలొక పక్క సగం సగం కలిసి తింటే రుచి పెంచే రసాలొక పక్క

పగలంతా వుక్కబెట్టినా చల్ల గాలి తిరిగేసరికి స్నానం చేసి, పౌడరు పోసుకుని, సెంటు రాసుకుని – 'ముప్ఫయ్ రోజుల్లో ఆ మూడు రోజులూ చెరిపేస్తే ఎంత బావుణ్ణు అనిపించే నెల

ఆరు బైట పక్క లేసుకుని, చుట్టు పక్కల వాళ్ళు చూసినాసరే అనుకుని వాటేసుకునేట్లు చేసే కొల లేని వెన్నెల

అన్నమయ్య అన్నట్టు ఆ వేడుకకి వెలలేదు

కాని

ఏం లాభం?

ఎన్నెలంతా ఏటిపాలయింది

నెల తప్పని పెళ్ళి ముచ్చట్లు మేస్తూ ఏరు నెమరేస్తోంది

అమ్మాయికి నెల తప్పిందన్న శుభవార్త కోసం ఎదురు చూస్తున్న సుబ్బలక్ష్మి తలి దండ్రులకి అమ్మాయి రాసిన వుత్తరంలో అక్షరమ్ముక్క అర్ధం కాలేదు

అన్నయ్యను చూడాలనిపించి హైద్రాబాదు వెళ్తున్నాను ఇక్కడి వేడి గాలులు తగ్గేదాకాతిరిగి-రాను. నన్ను తీసుకెళ్లటానికి మీరు ప్రయాసపడి రావద్దు వొస్తే నామీద వొట్టే

సుబ్బలక్ష్మి ఉత్తరం రక రకాల అనుమానాలకి దారి తీసింది

కానీ కట్నం లేకుండా పెళ్లి చేసుకున్న అల్లుడు అలగటానికి కారణం కనబడదు

కొత్త కాపరం పెట్టాక వెళ్ళి చూడక పోవటం వాళ్ల అవసరా లేవిటో కనుక్కోకపోవటం తమదే తప్పు.

వరాలమ్మకి వంట్లో బావుండక సీతారామయ్య యిల్లు కదల్లేకపోయాడు

సుబ్బలక్ష్మి యింకా చిన్నపిల్ల

గిల్లి కజ్జా పెట్టుకుని మొగుడిమీద కోపంతో వెళ్ళిపోలేదు కదా!

రెండో రోజున వెంకట్రావు దగ్గర్నించి ఉత్తరం వచ్చింది భాష వేరయినా భావం ఒకటే!

ముసలి ప్రాణాలకి దిక్కు తోచక హైద్రాబాదుకి కొడుక్కి వుత్తరం రాశారు

చెల్లాయి క్షేమంగా చేరింది మేనల్లుణ్ణి గారాం చేస్తూ యిప్పణ్ణించే మచ్చిక చేసుకుంటోంది ఇక్కడ ఎండలు కాస్త తక్కువగా వున్నాయి ఆఫీసు వాళ్లిచ్చిన కొత్త క్వార్టర్సులో ఎ సి రూము కూడా వుంది వొదినా మరదళ్లిద్దరూ సుఖంగానే కాలం గడిపేస్తున్నారు మీరేం బెంగపెట్టుకోవద్దు

కొడుకు రాసిన జాబు వరాలమ్మకి కాస్త వూరట కలిగించింది

'పులుపూ అదీ తినాలని అనిపించటం లేదటండీ అమ్మాయికి కుర్ర సన్నాసి వాడు రాయక పోయినా ఆ ముక్క కోడలు పిల్లయినా రాయొచ్చుగా' అంది కాస్త దిగులుగా

వరం నీ పిచ్చిగాని, పెళ్లయి నెలన్నా కాలేదు అప్పుడే ఏవిటే తొందర కుర్రకారు తీరే వేరు అని భార్యని ఓదార్చాడు సీతారామయ్య అప్పటికే వరాలమ్మ దిగులు పోకపోయేసరికి పోనీ! నీ కంత ముచ్చటగా వుంటే రోజూ నాకు లాలపోసి జోల పాడు అని నవ్వించే ప్రయత్నం చేశాడు

*    *    *

గంటకి అరవై నిమిషాలయితే, నిమిషానికి అరవై సెకండ్లు కూడా వుంటాయని వెంకట్రావుకీ తెలుసు సుబ్బలక్ష్మికీ తెలుసు పెద్ద ముల్లూ చిన్న ముల్లూ మధ్యాన్నం పన్నెండింటికీ, మళ్లీ రాత్రి పన్నెండింటికీ కనవిందుగా, విన పసందుగా వుంటాయని కూడా తెలుసు

కాని వెంకట్రావు పన్నెండు దగ్గరే ఆగిపోయాడు సెకను కూడా కదలనన్నాడు

సుబ్బలక్ష్మి తొందరపడి ఆరో అంకెకి చేరుకుంది అరసెకనుకూడా వెనక్కి జరగనంది

పలితంగా హైదరాబాదు వెళ్లిపోయింది బృందావనంలాంటి యిల్లు చెట్లు కొట్టేసి మోళ్లు మిగిలిన అడవిలా మారిపోయింది ఆ వాటాలో కురవటం అనవసరం అనుకుని తెలిమబ్బు ముసు-గేసుకుని జ్యోత్స్నాభిసారికలా వెన్నెల యిరుగిళ్లలో పొరుగిళ్లలో విరగబడి తిరగ సాగింది మబ్బు తునక అపశకునంలా అడ్డం వచ్చేసరిక నెల పొడుపునాడే అనుమానం వచ్చింది చంద్రుడికి సుబ్బలక్ష్మీ వెంకట్రావూ చిటపట లాడుకుని విడపోతారేమోనని!

*    *    *

గాస్కో కుక్కరు కొనందే వంట చెయ్యనుగాక చెయ్యను అంది సుబ్బలక్ష్మ అన్నం గిన్నె పగలకుండా కొట్టి

వచ్చే నెల జీతంలో తప్ప చచ్చినా కొనేది లేదు అన్నాడు వెంకట్రావు గిన్నె సొట్ట పడిందేమోనని చూస్తూ

కుంపటి రాజెయ్యటంతో కలువల్లాటి సుబ్బలక్ష్మి కళ్లు సంధేళకల్లా పద్మాల్లా వాడిపోతున్నాయని వెంకట్రావుక తెలుసు దాంతో పాటు గోపాలున కెన్ని ఎన్ని కోరికలున్నా నెలకు చేతికందేది జత మొక్కటే అనే పాటా తెలుసు

ఆడదన్నాక ఆ మాత్రం కష్టం సుఖం తెలుసు-కోవాల ని చిన్నప్పుడు అమ్మమ్మ రోజుకోసారి అనే మాటా గుర్తుంది

*    *    *

ఒక రోజు హోటల్నించి కారియరొచ్చింది విడి విడ కంచాలు యింకా విడి విడిగా మంచాలతో ఆ రోజు గడచిపోయింది

సుబ్బలక్ష్మి రెండోరోజు కను బొమ్మలతో ప్రశ్నించింది గాస్కో కుక్కరు గురించి

వెంకట్రావు బుజంమీద టవల్ దులిపి మరో బుజాన వేసుకున్నాడు

ఆ రోజు పస్తు!

మూడో రోజున సుబ్బలక్ష్మ పెట్టే సద్దుకుంది

వెళ్తున్నా అంది పొడిగా

పుట్టింటికా అన్నాడు కంట తడగా

కాదు హుస్సేన్‌సాగర్‌లోకి అంది పెట్టెకి తాళం వేస్తూ

హైదరాబాదని అర్ధమైపోయింది వెంకట్రావుక

ఎప్పుడొస్తావు అన్నాడు గోడమీద కాలెండర్లో శ్రీదేవి బొమ్మ చూస్తూ

వొచ్చే నెల – అని గోడమీద రాస్కోండి

పద బస్టాండ్ దాకా వస్తాను అన్నాడు పెట్టె పట్టుకోబోతూ

నేనే మీకు బరువు నా బరువు కూడా ఎందుకు? బస్టాండ్‌కి దోవ తెలుసు

సుబ్బలక్ష్మి గుమ్మం దాటింది

అందర్నీ అడిగానని చెప్పు పెట్టె తాళాలు ఎక్కడ పెట్టుకున్నావో జాగర్త

వెనకనించే కేకేశాడు వెంకట్రావు

ఆవాలి ఉష్ణోగ్రత రామగుండాన్ని మించి పోయింది

మల్లెపూలక ముళ్లూ రసాల్లో వేపగింజలూ కనబడ్డాయి వెంకట్రావుక

* విరహము కూడా సుఖమే కాదా

' నిరతము చింతన మధురము కాదా

అనే పాట రేడియోలో వస్తోంటే బస్టాండ్‌కి వినిపించా-లన్నంత గట్టిగా వాల్యూమ్ పెట్టాడు

నాలుగయిదు వాటాల వాళ్ళు తొంగి చూసినట్టు కనబడ సౌండ్ తగ్గించేశాడు సిగ్గుపడ

కొన్నాళ్లపాటు ఆపసులో పనికి సుబ్బలక్ష్మి నామస్మరణ అడ్డం రాదు ఆపసరుతో సహస్రనామ తిట్లు తప్పుతాయి

వూళ్ళోవున్న అయిదు హాల్సులో వున్న సినిమాలూ చెడా మడా చూసేయొచ్చు ఫ్రెండ్సని యింటికి పిలిచి పేకాడుకోవచ్చు ఇదీ బానే వుందనుకుంటూ వెంటనే ఆచరణలో పెట్టేశాడు వెంకట్రావు

పొద్దున్నే లేవగానే తనే నీళ్ళు తోడుకోటం తనే టవల్ తెచ్చుకోటం తనే వీపు రుద్దుకోటం తనే చాకలి పద్దు రాసుకోటం అలవాటు తప్పిన ఆప్పు హోటేలు భోజనం తనే తినటం – ఈ తనే తనే తనేలు మాత్రం ఏ సినిమా కవికీ కొరుకుడుపడని సంగీత దర్శకుడి ట్యూన్‌లా గిజగిజ లాడించాయి అయినా సరే 'విరహము కూడా సుఖమే కా అని తనే పాడుకున్నాడు

' సుబ్బలక్ష్మిక నాల్రోజులు వొదినతో, మేనల్లుడితో సరదాగానే గడిచింది చూసుకున్న వారికి చూసు-కున్నన్ని సినిమాలు రాజధానిలో – వెళ్ళే ఓపిక లేకపోతే టి వి వుండనే వుంది బుర్ర చెడగొట్టడానిక కాని చూసిన సినిమాలన్నీ ఒకే రకంగా కనబడ కదలూ కారెక్టర్లూ కలగాపులగమై పోయేవి

మేనల్లుడు రవిని తన పక్కలో పడుకోబెట్టి సత సీతాపతి వేరే గది ఏర్పాటు చేసుకున్నారు

మేనల్లుడు పక్క మీదక చేరగానే ఏదన్నా సినిమా కద చెప్పు' అని కొరుక్కు తినేసేవాడు రొండ్రోజులు సిన్సియర్‌గా పాత సినిమా కదలు చెప్పింది చ! యిందులో స్టంటూ లేదు డాన్సులూ లేవు పొద్దనే-శాడు వాడు కొత్తగా చూసిన సినిమా కద మొద-లెడితే మధ్యలో రామారావు నాగేశ్వర్రావుగా శోభన్-బాబు కృష్ణగా నలుగురూ కలిసి నరేష్ రాజేష్ లాగా ఎవరెవరో తెలీకుండా – ఏడుగురూ కూడబలు-క్కున్నట్టు చివరికి వెంకట్రావుగా మారిపోయేవారు

'అత్తకి సినిమా కద చెప్పటమే రాదు రామారావు తులసి కలిసి డాన్సు చేశారంటోంది అసలు వాళ్ళిద్దరూ కలిసి యాక్ట్ చేశారెంటి బ్రేక్‌ఫాస్ట్ దగ్గర మేనల్లుడి కంప్లెయింట్!

సీతా పతి పగలబడ నవ్వుకునేవారు–

సుబ్బలక్ష్మి పరధ్యానానికో సుపుత్రుడి సినిమా పరిజ్ఞానానికో!

సుబ్బలక్ష్మి ఆ యింట్లో వున్న వస్తువుల దరలన్నీ సీత నడిగి వివరంగా తెలుసుకునేది పడుకోబోయే ముందు గుర్తు పెట్టుకుని రాసుకునేది

నీకేం వొదినా! అన్ని నౌకర్యాలు అమర్చాడు మా అన్నయ్య అన్నది ఓ రోజున నోరుజారి

అబ్బే నౌకర్యాలు సంబడం అనుకోడమే గాని రొండ్రోజులకోసారి వూరు చూడ్డానికో, పనుల మీదో వచ్చే చుట్టాలు పక్కాలు వాళ్ళు చాలరన్నట్టు మీ అన్నయ్యగారికి ఆపీసు ఫ్రెండ్స్!



ఈ తాకిడికి నే తట్టుకోలేను బాబూ అంటే వింటారా? స్విచ్చేస్తే కాఫీ, టిఫిను, భోజనం రెడీ! నువు కష్ట పడేదేవిటోయ్ మధ్యలో అనేస్తారు అయిసువాటరు లేదంటే చాలు వున్న కాసిన్నీళ్ళూ అయిసు ముక్కల్లా గడ్డ కట్టుకుపోయేలా అరుస్తారు మా చెల్లాయి చూడు కొత్త కాపరానికి మా నాన్న ఏదీ సమకూర్చలేకపోయినా గుంభనంగా గడుపుకు రావటంలా అంటారు పైగా

సుబ్బలక్ష్మి ఆ రాత్రి వొదినన్నమాటలకి ఎన్ని అర్థాలు వస్తాయో అన్నీ ఆలోచించింది తను వొదినకి బరువా? చ చ అలా అనుకునే మనిషికాదు అని సంపెట్టుకుంది

అన్నయ్య యిచ్చిన కాంప్లిమెంటుకి మాత్రం మురిసి పోయింది కించిత్తు గర్వం కూడా కలిగింది

* * *

అత్తా! ఖైదీ కథ మళ్ళా చెప్పవూ

మేనల్లుడు రాత్రి తొమ్మిదింటికి మారాం మొదలెట్టాడు

మల్లెపూల మిదకీ రసాల మీదకీ, వాటి సరసాల మీదకీ మనసు మళ్ళిన సుబ్బలక్ష్మి కథ చెప్పటం దేనికి? నేనే ఖైదీని అనాలనుకుంది కాని – పైకి మాత్రం చెబుతా గానీ – ఈ రాత్రికి పక్క తడిపితే రేపట్నుంచే నా దగ్గర పడుకో బెట్టుకోను అంది

"అయితే వుండు యిప్పుడే వస్తా" అని చివాలున లేచి బాత్రూంలోకి వెళ్ళి తిరిగొచ్చి యిక మొదలెట్టు ఖైదీ అన్నాడు వాడు

* * *

వెంకట్రావ్ ఇంట్లో గడియారానికి కీ యిచ్చి పది రోజులయింది పెద్ద ముల్లు పన్నెండు దగ్గర, చిన్న ముల్లు ఆరు దగ్గర వుండిపోయాయి

ఇల్లు పేకాట క్లబ్బుగా మారి గబ్బు కంపు కొట్ట సాగింది

యాష్ట్రే లేవిరా' అన్నాడొక చైన్ స్మోకరు

ఫ్రిజ్ లేకుండా ఎలా వుంటున్నావురా అన్నాడో ఎవ్వరో

కట్ మారినప్పుడల్లా కరకరలాడే పదార్థాలు వేడి వేడి టీలు వుంటే బావుణ్ణురా అన్నాడో పోతురాజు

## అంతరంగం

నా కనుల ముందే
జరుగుతోంది అన్యాయం!
దాన్నాపాలనే
నా తాపత్రయం!!
అయితే ఎవరేమనుకుంటారో
అన్న సంశయం!
నేనేమయిపోతానో
అన్న భయం!!

–లంక ఫణీందర్
–సలుమూరి చక్రపాణి

## ఫ్లెషర్ కుక్కర్

వెంకట్రావు మనసులోనే తిట్టుకున్నాడు పెళ్ళి కొచ్చి ఉగ్గు గిన్నెలూ, లక్క పిడతలూ చిన్న పిల్లల గౌన్లూ చదివించి తనను ఏడిపించిన వెధవలు గాస్ట్ కుక్కరూ కొనివ్వకూడదూ అనుకున్నాడు

అతననుకున్న మాటలు కొందరు మిత్రులకు టెలిపతీ ద్వారాతెలిశాయి

అప్పో సప్పో చేసి గ్యాస్ స్టౌ కుక్కరూ కొనేసి వుంటే ఈ కష్టాలు తప్పేవిగదా అనుకున్నాడు అరయుగం

పక్కింటి పిన్నిగారికి అది కూడా తెలిసి పోయింది

* * *

అదే క్షణాన ఎంత పతితో తీరిగ్గా సుబ్బలక్ష్మి గురించి నివేదిక అందించింది

మీ బావమరిది దగ్గర్నించి జాబూ జాడ లేదు ఎల్లా ఒక్కతే అన్ని పన్లూ చేసుకోలేక విసిగిపోయుంటుంది పని మనిషన్నా దొరికిందో లేదో సుబ్బలక్ష్మి వాలకం చూస్తుంటే నా కేదో అనుమానంగా వుంది పోనీ మీరన్నా యింటి సామాను కొనివ్వకూడదంటే అని ముగించింది

మరి ఆ సంగతి యిన్నాళ్ళూ చెప్పవే అని తన పెదాలొత్తి పెళ్ళాం నోరు మూసేసి ఆనాటి ప్రసారం ఆపేశాడు పతి

*

మర్నాడే సుబ్బలక్ష్మి ప్రయాణం ఇంత సామానుతో ఒక్కదానివే ఎలా వెళతావో ఏవిటో! నే వొద్దామంటే సెలవలేదు పోనీ నీ అల్లుణ్ణి తీసుకెళ్ళా వేవిటే! దోవ పొడుగుతా సినిమా కథలు వింటూ సామాను క్కాపలా కాస్తాడు అన్నాడు పతి

ఇంటెడు సామానుకొని ఒక్కతవే ఆడ పని మగ పనీ చూసుకుని ఈ ఎండనపడి ఎలా వెళ్తావో ఏవిటో హైదరాబాదు జాగర్త నాయనా పక్కింటి పిన్నిగారు సానుభూతి చూపించింది

సూర్యాపేటలో బస్సుల డ్రైవర్లు మారుతున్నారు నిద్రలోకి జారుకునే వారొకరు మెలకువలోకి కోలుకుంటున్న వాళ్ళు మరొకరు

కండక్టరు మాత్రం ఎక్కే దిగే మనుషుల్ని జాగర్తగా చూసుకుంటున్నాడు

మల్లె పూల కొట్టు దగ్గర వెంకట్రావూ పళ్ళ కొట్టు దగ్గర సుబ్బలక్ష్మి ఒకర్నొకరు చూసుకున్నారు

సుబ్బలక్ష్మి మల్లె మొగ్గయింది

వెంకట్రావు హిమాలయసంధయాడు

హైద్రాబాదు వెళ్ళే పాసెంజ రొకరు మిస్సయ్యారని కండక్టరు అర గంట సేపు బస్సాపి పురుషుల మరుగుదొడ్లు కూడా వెతికించాడు

ఆ అరగంటా ముప్పయ్ యింటూ ముప్పయ్యో యుగాలుగా గడిచింది హైద్రాబాద్ వెళ్ళే పాసెంజర్లకి

* *

మర్నాడు పడకింట్లో కొత్తగా కొన్న డబల్ కాట్ బెడ్‌కి ఆనింటా వున్న డ్రెస్సింగ్ టేబిల మీదున్న గడియారం పగలు పన్నెండయిందని చెప్పింది

వాడిపోయిన మల్లెపూలకి మాత్రం జన్మ ధన్యమైనట్టయింది

రసాలకి మాత్రం నోరూరుతోంది రాత్రి పన్నెండు దాటాకయినా ముళ్ళు కదిలి వీళ్ళిద్దరూ తింటా తింటారా అని! □




